# బ్లాగు పుస్తకం

## సుజాత
(మనసులో మాట)

## రహ్మాన్
(సత్యాన్వేషణ)

SuraVara.com

**This book only shows you the path and familiarize with it.**

**You need to make your own journey!**

**ఈ పుస్తకం కేవలం మీకు దారి చూపించి, ఆ దారి గురించి చెప్తుంది,**

**మీ ప్రయాణం మీరే చెయ్యాలి సుమా !**

# Blagu Pustakam

Authors:

- **Sujata**

(manishi-manasulomaata.blogspot.com)

- **Rahman**

(satyaanveshana.blogspot.com)

Technical editor:

- **Kiran Kumar Chava**

(chavakiran.com)

© Authors

Price : Rs. 230/- only.

Copies: 1000

Printed at:

**Rainbow Print Pack**

7-1-548, Ameerpet, Hyderabad – 16

Ph : 040 23731620

**Publisher:**

SURAVARA

**For Copies:**

**www.suravara.com**

**చరం - 09440409160**

# ఈ పుస్తకం ఎందుకు చదవాలి?

మనసులో రేకెత్తే భావాలను ఎప్పటికప్పుడు అందరితో పంచుకోవడానికి, ఇష్టమైన విషయాలను ఎప్పటికప్పుడు గ్రంథస్థం చేసుకుని దాచుకోడానికి, సంప్రదాయేతర మీడియాను తయారు చేయడానికి బ్లాగులు అద్భుతమైన సాధనాలు. కాని ఇంకా ఈ బ్లాగుల గురించి ఆంధ్రదేశం మొత్తం తెలియలేదు. బ్లాగులు ఉంటాయి అని తెలిసిన వారికి కూడా వాటిని ఎలా చదవాలో, ఎలా వ్రాయాలో తెలిపే సమాచారం సులభంగా అందుబాటులో లేదు.

- బ్లాగుల గురించి అన్ని విషయాలనూ చర్చించడానికీ
- లోతుపాతులేమిటో తెలుసుకోడానికీ
- తెలుసుకొని పరిమితుల్లో రాయడానికీ
- పరిధులు తెలుసుకోడానికీ
- రాయదగ్గ విషయాలు రాయకూడని విషయాలకు మధ్య గల సన్నని రేఖా మాత్రపు తేడాని గుర్తించడానికి

మొత్తం మీద తెలుగు బ్లాగుల గురించి పూర్తిగా తెలుసుకోడానికి ఈ పుస్తకం దోహదం చేస్తుంది.

***అంటే కొత్తగా బ్లాగు మొదలు పెట్టే వారికి ఈ పుస్తకం ఒక కరదీపికగా వెన్నంటి ఉండి, సహాయం చేస్తుంది.***

విజయాన్ని సాధించాలనే తపన ఉన్న వ్యక్తులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ తమని తాము కొత్త ప్రపంచానికి సంసిద్ధంగా ఉంచుకుంటారు. సాంకేతికంగా ముందడుగు వేసిన వ్యక్తులైనా, సమాజమైనా, ఉప సమాజమైనా, కులమైనా, మతమైనా, దేశమైనా, వారికెప్పుడూ విజయం తథ్యమని, వారెప్పుడూ ముందు వరుసలోనే నిలుస్తారని చరిత్ర నిరూపించిన తార్కాణాలు అనేకం! సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందకపోయినా,

అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం అందరూ వినియోగించుకోకపోయినా ఒక సమాజమంతా మొత్తంగా వెనుకబడిపోతుంది.

బ్లాగుని మొదలుపెట్టి రాస్తున్న వారికి సైతం కొన్ని సరికొత్త సాంకేతిక విషయాలు తెలీకపోవచ్చు. ఎందుకంటే బ్లాగు రాయడానికి ప్రాథమిక అర్హత భావ వ్యక్తీకరణే తప్ప సాంకేతిక పరిజ్ఞానం కాదు కాబట్టి! బ్లాగుల్లో ఎప్పటికప్పుడు వస్తున్న సాంకేతిక పరిజ్ఞానపు మార్పులను, అభివృద్ధిని, ఈ పుస్తకం చర్చించి వాటిని బ్లాగరులు తమ బ్లాగులో అన్వయించుకోవడానికి సహాయపడుతుంది.

సాంకేతికంగా వచ్చే కొత్త కొత్త మార్పులూ అభివృద్ధీ పట్టణాలు, పల్లెల వరకు చేరలేదనీ, అది నగరాలకే పరిమితమైనదనీ, ఇదివరలో ఒక అభిప్రాయం ఉండేది. అయితే అంతర్జాల[1] సౌకర్యం బాగా విస్తరించాక సాంకేతిక అంశాల మీద అవగాహన పెరిగింది. కానీ అది కొంత వరకే పరిమితం అయింది. ఇది మరింతగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. బ్లాగులు వ్యాప్తి చెందితే సాంకేతిక పరిజ్ఞానం కూడా వికేంద్రీకృతం అవుతుంది. కొత్త విషయం తెలుసుకున్న ప్రతి బ్లాగరూ వాటిని ఇతర బ్లాగర్లతో పంచుకుంటారు.

తెలుగులో దాదాపు ఏడెనిమిది సంవత్సరాల క్రితం ప్రారంభమైన బ్లాగులు శరవేగంగా వ్యాప్తి చెందాయి. ఉద్యోగులు, గృహిణులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, రచయితలు, ఇలా ఒకరేమిటి... ప్రతి ఒక్కరూ బ్లాగులు రాస్తున్నారు. మనస్సులోని భావాలను స్వేచ్ఛగా రాస్తూ పంచుకుంటున్నారు.

## ❖ బ్లాగుల్లో ఏం రాసుకోవాలి?

---

[1] Internet

❖ ఎలా రాసుకోవాలి?

❖ పరిమితులేమిటి?

❖ కాపీ రైట్ విషయాలేమిటి?

❖ బ్లాగుల్లో రాసుకున్న విషయాలు ఎంతవరకూ ప్రైవేట్‌గా ఉంటాయి? అవి అలా ఎంతమందికి చేరతాయి?

❖ బ్లాగుల వల్ల స్నేహాలు పెరుగుతాయా, విరుగుతాయా?

❖ బ్లాగుల వల్ల శత్రువులు కూడా ఏర్పడతారా?

❖ సంకలినులు అంటే ఏమిటి?

*ఇవన్నీ సులభంగా తెలిసిపోవాలంటే ఈ పుస్తకం చదవాలి.*

**ఈ పుస్తకం చదివితే...**

✓ బ్లాగులంటే ఏమిటో తెలుస్తుంది.

✓ బ్లాగులు ఎలా ఉంటాయో తెలుస్తుంది.

✓ బ్లాగులు ఎలా చదవాలో తెలుస్తుంది.

✓ బ్లాగులు ఎలా రాయాలో తెలుస్తుంది.

✓ బ్లాగులపై చక్కని అవగాహన కలుగుతుంది.

## సోపానాలు ...


ఈ పుస్తకం ఎందుకు చదవాలి? ....................................1

1. హలో ప్రపంచమా ! ............................................ 4

2. బ్లాగంటే? ........................................................... 6

3. వర్డ్‌ప్రెస్‌లో మీ బ్లాగును సృష్టించండి. .....................10

4. బ్లాగులు ఎవరు (ఏం) రాస్తున్నారు?.................... 24

5. బ్లాగ్ ఎలా చదవాలి? ........................................ 29

6. బ్లాగుట కొనసాగించుట........................................ 34

7. బ్లాగుల వల్ల కష్ట నష్టాలు........................................ 40

8. మరింత లోతుగా బ్లాగుట ........................................ 42

9. సంకలినులు........................................ 58

10. బొమ్మలు, వీడియోలు........................................ 60

11. కుడి పనిముట్లు........................................ 66

12. వ్యాఖ్యలు ........................................71

13. వ్యాఖ్యల నిర్వహణ ........................................ 78

14. అమరికలు........................................ 87

15. అలంకరణలు........................................ 93

16. బ్లాగింగ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలు: ........................................ 95

17. తెలుగులో టైపు చెయ్యడం ఎలా?........................................102

18. ఈ-మెయిల్ సృష్టించుకోవడం ఎలా? ........................................105

18. సూచీ ........................................106

# 1. హలో ప్రపంచమా !

**ఒక బ్లాగు, బ్లాగరు జననం:**

రవి - ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. అతను గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రం వెలుపలా, దేశం వెలుపలా ఉద్యోగాలు చేసి,

చివరకు గూటికి చేరిన గువ్వలా హైదరాబాదులో ఒక పెద్ద కంపెనీకి వచ్చి మూడు మాసాలవుతోంది. వచ్చిన ఒకటి రెండు నెలల్లో హైదరాబాద్ చుట్టు పక్కల ఉన్న విహారయాత్రా స్థలాలు చూశాడు. వారాంతం వస్తే బోర్ కొట్టసాగింది. వారం మొత్తం ఊపిరి సలుపని పనులతో ఉండే రవి, వారాంతం మాత్రం ఎటువంటి ఆఫీస్ పని పెట్టుకునే వాడు కాదు. కానీ హైదరాబాద్ నుండి ఇంకా చూడటానికి ఏం మిగిలాయి అని చూస్తే కావాల్సిన సమాచారం లభించటం లేదు.

అటువంటి సమయంలో ఒక రోజు అంతర్జాలంలో[2] శోధిస్తూ ఒక బ్లాగును చూశాడు. రవికి ఆశ్చర్యం కలిగించేట్టు అది పూర్తిగా తెలుగులో వ్రాసి ఉంది. దానిలో కుంతల అనే జలపాతం గురించి, అక్కడికి ఒక రోజులోనే హైదరాబాద్ నుండి వెళ్లి రావచ్చనీ, ఇలా ఒక యాత్రా టపా ఉంది. ఇహ రవి వెళ్లకుండా ఉంటాడా ?

* * *

అంతకు కొద్ది గంటల ముందే రవి కుంతల వెళ్ళి వచ్చాడు. ఫోటోలు కంప్యూటర్లో కాపీ చేసుకుంటూ తనకు ఈ అందమైన ప్రదేశం గురించి తెలియచేసిన బ్లాగు తెరిచి అక్కడ ధన్యవాదాలు అని ఒక వ్యాఖ్య వ్రాశాడు. కానీ తన కంప్యూటర్లో అప్పుడే కాపీ చేసిన ఫోటోలు చూస్తుంటే తన అనుభవాన్ని కూడా ఎందుకు బ్లాగుగా వ్రాయకూడదు అనిపించింది. వెంటనే తన యాత్రానుభవాన్ని కూడా ఒక కొత్త బ్లాగు తెరిచి అందులో వ్రాశాడు.

అలా మొదలైంది రవి బ్లాగు ప్రస్థానం. ఇప్పటికీ హైదరాబాదునుంచి వారాంతాలు విహారయాత్రలు వెళ్లాలనుకునే వారికి రవి బ్లాగు ఒక మార్గదర్శిని. రవి హైదరాబాదులోని ప్రముఖ తెలుగు

---

[2] Internet

బ్లాగర్లలో ఒకడయ్యాడు. ఆఫీసులో కూడా రవికి ఈ బ్లాగు ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చింది.

## 2. బ్లాగంటే?

అంతర్జాలం విస్తరించాక సోషల్ నెట్ వర్కింగ్ బాగా పెరిగిపోయింది. ఆర్కుట్, ఫేస్ బుక్, ప్లస్, ట్విట్టర్ ఇంకా ఎన్నెన్నో నెట్‌వర్కులు! వాటికి జేజమ్మ లాంటిది బ్లాగు! మనసులోని భావాలను స్వేచ్ఛగా, అందంగా, మీ సొంత డైరీలో రాసుకున్నట్లు వ్యక్తీకరించుకునే అవకాశం మీకు బ్లాగులో దొరుకుతుంది. రాసే విషయాలు, శైలి ఆసక్తికరంగా ఉంటే ఎంతో మందికి చేరువవుతారు! బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, అమీర్ ఖాన్, సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఇంకా గట్టిగా మాట్లాడితే వర్మ **నా ఇష్టం** పుస్తకం మొత్తం బ్లాగులో ముందుగా వ్రాసుకున్నదే) కూడా తమ బ్లాగు ద్వారా ఎంతోమంది అభిమానులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ వారి వ్యాఖ్యలకు స్పందిస్తూ కబుర్లాడుతుంటారు.

బ్లాగంటూ మొదలుపెడితే దాన్ని కొనసాగిస్తూనే ఉండటానికి ప్రధాన కారణం బ్లాగు పాఠకులతో పరిచయం, వ్యాఖ్యలూ ప్రతి వ్యాఖ్యలూ రాసుకోవడం! ముఖ పరిచయం కూడా లేకుండానే మన రాతల్ని అభినందించేవారూ, సునిశితంగా విమర్శించే వారు, బ్లాగు టపా అంశాన్ని బట్టి ఆసక్తితో చర్చ మొదలుపెట్టేవారూ, ఆ చర్చను ఆసక్తితో అనుసరిస్తూ మధ్యలో మాట కలుపుతూ మరికొంత మంది కొత్త పాఠకులు! ఇలా ఎంతోమంది బ్లాగు టపా వల్ల వచ్చి మనతో కలుస్తారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=545**